

# రంగభూమి

"బాంగ్లాదేశ్‌ను గుర్తించాలి." అన్నాడు వక్త కళ్ళు మూసుకుని ఎడంచేత్తో ఉపన్యాసాన్ని మరి కాస్త ఒత్తుతూ. తల ఊపు కాస్త క్రాపు చెదరగొట్టింది. పెదవులమీద వెటకారపు చిరునవ్వు. మూసిన కళ్ళు చిరునవ్వుతో మరి కాస్త మూసుకున్నాయి.

నోరంతా సిగరెట్టు కోరింది. సభలో కాల్చడానికి వీల్లేదు. కొనలేదు కూడా. తెలిసే జేబు తడుముకున్నాను. రెండు రూపాయి కాగితాలూ భద్రంగా ఉన్నాయి. ఉన్నది రెండే.

"ఇది జాతీ - మ్మత - ప్రశ్న కాదు. మ్మానవ సమస్య. మ్మానవ సమస్య. హిందూ క్కాదు. ముస్లిమ్ క్కాదు. మ్మానవ సమస్య."

మళ్ళీ కాస్త క్రాపు గెంతింది. క్రాపులో పాయ. ఎడంచెయ్యి ఊపినప్పుడల్లా ఎగిరి యధాస్థానంలో పడుతుంటుంది. అతడు శరీరం అంతటితోటీ ఉపన్యసిస్తాడు.

"అమ్రికా సంగతేంటి? అమ్రికా? ఆళ్ళకి మందుగుండ స్తన్నారంటగా? పాకిస్తానోళ్ళకి?"

కళ్ళు సగం మూసుకుని అడిగాడు మా ముందువరుసలో కూర్చున్న వయోవృద్ధు. మూడు నాలుగు రోజుల వయసుగల తెల్లటి గడ్డం బూరుగుదూదిలా నల్లటి డొక్కు దవడలమీద అంటుకొని ఉంది. అడుగుతున్నప్పుడు నోరు ఎడంపక్కకి ఎక్కువ సాగింది. చూపులేని చూపులు అతని ఎదుట కూర్చున్న ఆసామి మెడమీద కదలకుండా నిలిచాయి.

చాలా సేపుగా ముక్కుకి తగులుతున్న సారా వాసన యిప్పుడు మెదడుకి తగిలింది.

"ఉష్." అన్నాడు నా వరసలో ఎడం పక్క నాలుగో ఆసామీ.

"ఏం? అమ్రికా సంగతేంటని అడక్కూడదా? మరి చైనా ఆళ్ళు...."

"షటప్." సభలో ఎక్కడో మరో గొంతు.

నోరు అకలిగా ఆరిపోయింది. సారా వాసన అకలి రేకెత్తించింది. లేచి మెల్లగా వరస చివరవరకూ వచ్చాను నలుగుర్ని దాటి. అడ్డతాడు కిందనించి వంగి నడవలో వడ్డాను.

సభలో నిమ్నోన్నత జాతుల మధ్య నడవలో.

"అందుచేత మనం బ్యాంగ్లాదేష్‌ను వెంటనే...."

పేవ్‌మెంట్ మీదికి వచ్చేసరికి నాకన్న ముందు జాగ్రత్తపడ్డ జనం తోసుకుంటూ పోతున్నారు- బస్‌స్టాపుల దగ్గరికి.

జేబు తడుముకున్నాను, లేని సిగరెట్ల కోసం. కాదు వున్న రెండు రూపాయినోట్ల భద్రత కోసం, నా భుజం తట్టారెవరో. వెనక్కు తిరిగి చూశా. రామసుబ్బు. మీటింగుకొచ్చాడా? అలాంటి అభిరుచులు అతనికున్నాయని నేననుకోలేదు.

జనం పలచగా ఉన్న వేపు అనుకోకుండా నడిచాం. ఒక టాక్సీ మమ్మల్ని మొగమాట పెట్టడానికి మెల్లగా ఆగుతూ మా పక్కగా సాగింది. చెయ్యి ఊపాడు రామసుబ్బు.

"మీ ఇల్లెక్కడ?"

"రాయపేట."

"ఎక్కు."

ఎక్కకేం జేస్తాడు? ఎక్కి జేబులో రెండు రూపాయలూ తడుముకున్నాడు.

"మొదల్లే మౌంబళత్తిలే ఎన్నై ఉట్టిట్టు- అప్పరం రాయపేట-"

నా గుండెలు కాస్త బొడ్డుదాకా జారాయి. రామసుబ్బు నాతో మాట్లాడుతూనే డ్రైవర్‌కి దారి చెపుతున్నాడు.

"వస్తుని- వాడు క్లబ్బు జాకీ,కొట్టినాడు. తీస్తినంటే పన్నెండు గుడ్, లోనికిపోతే షో అయేదాన్కి ఛాన్సుండె, పోతిని షో ఆల్‌కౌంట్. రాలే. చక్రంగాడు డీల్‌వుల్ కౌంట్, నూత్తిమూణు.... మెళ్ళమా అప్పొ ఇడతుపక్కం.... వూల్ పోచ్. అంబదు

రుణా...." నా జేబులో రెండే. రామసుబ్బుడి గాడు మీటరు మీద నూట అరవై జేబులో డబ్బు చాలదు. ఇంట్లో లేదు. రాత్రి పది గంటలవేళ పక్కయింటివాళ్ళని లేపి అప్పు అడగాలి. రిస్టువాచి ఇచ్చి రేపు రమ్మంటాను. అయితే సిగరెట్లు ఎందుకు కొన కూడదు? కొనలేదు.

ఇంటి ముందు ఆగింది. "మూణు ఇరువదు." జేబు తడుముకున్నాను. పోయిన పదిరూపాయిలనోటు కోసంలాగ.

"ఎన్న సార్!"

పదిరూపాయిలు ఎక్కడో పోగొట్టుకున్న కాల్పనిక సత్యం మాటల్లోకి అనువదించబోతుంటే.

"అమ్మయ్య! వొచ్చావా?" ఆస్తిపరుడి గొంతు! మా ఇంటి కిటికీలోంచి తొంగి చూసింది.

"టాక్సీ ఉంచు మనం పోవాలి."

ప్రాణం లేచొచ్చింది.

"వెధవ మీటింగులూ నువ్వూ, సాయంత్రంనించి ఫోన్ చేస్తున్నా. ఆరోసారి చేస్తే ఇంక ఆవిడ తిడతారని నొచ్చేశా. ఎప్పటికన్నా రాకపోతావా అని."

"పాపం! ఎంత భయం వేసిందంటే." అంది మా ఆవిడ అరుగుమీద నిలబడి.

కోటులోపల చంకకింద ఎత్తుగా కనబడుతోంది. అతనెక్కుతుంటే సరుకు. పెద్ద మా ఆవిడకి కనబడకుండా నాగరికం!

"ఎన్నిగంటలకి!" మా ఆవిడ వేసింది సబబైన ప్రశ్న.

"ఎందుకండీ. పదీ పదిన్నర లోపుగా...."

"ఈ రాత్రా, రేపొద్దున్నా?" అదీ సబబైన అనుమానమే.

టాక్సీ కదిలాక. ఇంకా ధైర్యంగా సిగరెట్లకి రెండు రూపాయలు పెట్టుబడి పెట్టొచ్చుననిపించింది. పిచ్చి ఆలోచన ఆస్తిపరుడుండగా నేనెందుకు కొనడం?

ఆస్తిపరుడి పేరు సోమసుందరం. 'సోమ్స్' అంటాం. గాల్ఫ్‌వద్ద హర్‌సైడ్ సొగాలోని ప్రసిద్ధి ఆస్తిపరుడి పేరు. అంచేత ఆస్తిపరుడు కూడా.

"ఏమిటి విశేషం?"

ప్రశ్నలో కుతూహలం లేదు. "విశేషం" ఏదైనా దక్కేది అనుభవం. చెయ్యి జేబు వెతికింది. రెండు రూపాయిలు కోసంకాదు అలవాటుకొద్దీ. సిగరెట్లు కోసం. సోమ్స్ ఆత్రంగా తీసి ఇచ్చాడు. సిగరెట్టుపెట్టి అగ్గిపెట్టి: ఎందుకీ అతిమర్యాద? ఏదో ఉంది నాతో పని. నాతో ఏం పనుంటుంది ఏదికీ పేరు తప్ప డబ్బులేని రచయితతో!

టాక్సీ పంపేస్తుంటే అడిగాను. "తిరిగి ఇళ్ళకి చేరుకోడం?"

"మన కారుందిగా! సుబ్బుగాడికోసం పంపా సామగ్రి తీసుకురమ్మని."

గోల్ఫ్ అనెక్సి హాలులోంచి వెనక వరండాలోకి అడుగుపెట్టాం. వైతరణి వాసన గుప్పుని గుండెలంతా నిండి పోయింది. కాస్త తల తిరిగినట్లయింది.

"ముత్తూ! ఆరు కుర్చీలు - రెండు గుండ్రబల్లలు వెయ్యి. కాస్త అటు జీడిపప్పు, ఫింగర్ చిప్స్ చెయ్యి తొందరగా...."

ముత్తు అతి హడావిడిగా ఏర్పాట్లు చేస్తున్నాడు. స్తంభానికి జేర్లబడ్డాడు. ఇలాంటి క్లబ్బులో మెంబరౌతానో! ఎప్పటికన్నా! చెయ్యి జేబు తడిమింది, రెండు రూపాయలు, అంతులేని పేరు ప్రఖ్యాతులు నా ఆస్తి, ఇలాంటి 'మిత్రులు' అప్పుడప్పుడు పిలుస్తుంటారు. నన్ను ఎందుకు పిలుస్తారో! ఈ 'మిత్రులు' ఎవళ్ళు నా పుస్తకం ఒక్కటి చదవలేదు, కాని గొప్ప రచయితనని ఒప్పుకుంటారు.

రెండు కార్లు ఆగాయి, అవతల ఒకదాని వెనక ఒకటి, తెల్లని ఖద్దరు వ్యక్తి ఒక్కడూ దిగాడు ఒక కారులోంచి. తెల్లగా చీకటి హాల్లోంచి నడిచి వచ్చాడు లోపలికి. సోమ్స్. "ముత్తూ! ముత్తూ! ఇడియట్ హాల్లో లైట్ వెయ్యాలని తెలీదూ?" అన్నాడు ఆత్రంగా.

"లైటెందుకండి? చీకట్లో వుంటే వెలుగులో వన్నీ స్పష్టంగా చూడొచ్చు." అన్నాడు తెల్ల ఖద్దరు వ్యక్తి. చీకట్లో 'ఖద్దరు' ఎలా కనిపించింది నాకు? కన్ను చూడలేక పోయినా, మెదడు గ్రహించింది.

"ఇతను మా ఫ్రెండు నవలలు రాస్తాడని...."

"వారిని చూడలేదుగాని, తెలుసు."

"వీరు ఫలానా ఫలానా.... కొత్త కాంగ్రెసు ఎం. పి." అన్నాడు సోమ్స్.

మూడు కుర్చీలూ ఆక్రమిస్తుంటే, రెండో కార్లో జనాన్ని గురించి నాకు ఆత్రం ఎక్కువైంది.

"నేనే తీసుకురమ్మన్నాను మిమ్మల్ని, మిమ్మల్ని కలుసుకోవాలని చాలా కాలంగా నేను యూరప్‌నించి తిరిగొచ్చినప్పటినించి...." అన్నాడు ఖద్దరు ఎం. పి.

సామగ్రి రంగప్రవేశం. రామసుబ్బు, రంగారావు వైతాళికులు. ఖద్దరు ఎం. పి. మాటలు తాత్కాలికంగా చెవికి ఎక్కలేదు నాకు.

'మిస్ సుందరి పిళ్ళె ప్రఖ్యాత నర్తకి, రంగారావు ప్రకటన.

సోమ్స్ అతి చాకచక్యంగా ఖద్దరు ఎం. పి. పక్క చేతుల్లేని కుర్చీలో కూర్చో పెట్టాడు సామగ్రిని. అతను లోక సభా మర్యాద ననుసరించి "స్వాగతం"అన్నాడు. రాజకీయ దరహాసం జతచేర్చి కాస్త నడుం ఎత్తినట్టు ఎత్తి వెంటనే నా వంక తిరిగి వెనకటి సంభాషణ, అంతరాయం కలిగినప్పటినించీ అందుకున్నాడు.

"నేను యూరప్‌నించి తిరిగొచ్చినప్పటినించీ."

తెలుసయ్యా. పేపర్లో పడిందిగా నీ బొమ్మతోసహా? సర్కారు సొమ్ము తేరగా వొస్తే, యూరప్ ఏమిటి, చంద్రమండలం దాకా పోయొస్తాను నేను.

"ఫ్రాంక్‌ఫర్ట్‌లో నా ప్రసంగం ఒకటి రికార్డ్ చేశారు రేడియోకి."

చెయ్యరూ మరి? మన ఎం. పి.లు ఎంత వాళ్ళో పై దేశాల వాళ్ళకేం తెలుస్తుంది?

"అందులో మీ నవలని గురించి రెండు నిమిషాలు చెప్పాడు- మీ 'అభ్యాగతులు' నవలని గురించి."

నా నవలా? అభ్యాగతులా? అది చదివిన ఎం. పి. చదివి అర్థం చేసుకున్న ఎం. పి. దాన్ని గురించి పరదేశంలో రేడియో ప్రసంగంలో రెండు నిమిషాలు మాట్లాడిన ఎం. పి. ఒకడున్నాడా!!

"గుంటర్ గ్రాస్ రచనా శిల్పానికి ఉన్న పోలికలు...."

పాలగుమ్మి పద్మరాజు

### పదబంధ ప్రహేళిక సొల్యూషన్

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| నా | వ | ■ | ప | స | రు | ■ | క్రా | న |
| నా | గ | తి | ■ | న | ■ | సా | మె | త |
| ■ | రు | ■ | తా | క | డు | ■ | ష్ఠి | ■ |
| ప | ■ | యు | ■ | స | ■ | గా | ■ | పం |
| కా | సు | బ్రు | హ్మ | నం | ద | రె | డ్డి | ది |
| కి | ■ | హ్మ | ■ | ద | ■ | లు | ■ | సి |
| ■ | ని | ■ | జ | నా | భా | ■ | గా | ■ |
| క | రు | లు | ■ | దు | ■ | న | లు | న |
| వి | డు | ■ | మ | లు | కు | ■ | కీ | తి |

పట్టేశాడు అమ్మగాడిద కొడుకు! పర లేదు. గుంటర్ గ్రాస్‌ని చదివిన ఎం. ; ఒకడున్నాడంటే దేశానికి వినాశం అ త మరీ దగ్గర్లో లేదని ఒప్పుకోవాలి!

"లేదాలు - తర్కించాను,"

సోమ్స్‌కి ఈ సంభాషణ అంతగా న చ లేదు. మగువమధువుల జములు అ క వలలో ఎం. పి. గారిని పట్టాలని అ ని ఆత్రం. పానీయం గ్లాసుల్లో స్వయ గా పోస్తూ సుందరీ ఓశ్కి చెవిలో గుస స లాడాడు. సుందరీ పిల్లి- చల్లని ఐస్ సో కా విస్కీమీద పోసి, చురుకుగా చెమరిస్తు గ్లాసు ఆ చేత వయ్యారంగా ఎం. పి. గా కి అందించబోయింది. సాహితీప్రియ ఎం. పి. చేత్తో అందుకోబోయాడు. వయ్యార రో గారం జత జేర్చి, 'ఉహు' అంది. ని పెదవుల కందించింది. ఎం. పి. చప్పరి చ కుండా ఆమె వంక చూసి-

"పిల్లే! సంస్కృత సంబోధన, త ప్ప పట్టుకోవద్దు- ఎవరి చేత్తో వారు పట్టు ని చప్పరిస్తే తప్ప విస్కీ పట్టివ్వదు."

గ్లాసు తన చేతిలోకి తీసుకున్నా క. ఎం. పి. మరొక చేతితో ఆ మెడా లు కదిలించాడు. గ్లాసు బల్లమీద పెట్టి, ఆ చేత్తో ముత్తుపెట్టిన ఫింగర్ చిప్స్ స్త మిరపకాయ సాస్‌తో జోడించి ఆప్యా యంగా నమిలి, మరొక గుక్కెడు విస్కీ తాగి,

"మీరు ఆ నవలని ఇంగ్లీషులోకి తర్జుమా చేయించి ఇవ్వగలిగితే పబ్లిషర్సుని నేను చూసిపెడతాను. ఇంగ్లీషు తర్జుమా-బాగుంటే- అమెరికాలో పబ్లిష్ చేయించవచ్చు జర్మన్ వెర్షన్ గారంటీ."

'పిల్లే' ఆయన మీదికి జరిగింది. ఆ మెడా, వేలు ఆయన వలపులు ఆమె చేల చెరంగు మాటున చిన్న కల్లోలం లేవదీస్తున్నాయి. 'పిల్లే' మరికాస్త ఒరిగింది.

నా చెయ్యి అనుకోకుండా జేబు తడి మింది. రెండు రూపాయి కాగితాలూ నా జీవిత పునాదిరాళ్ళలా తగిలాయి. సోమ్స్ పొరబడి సిగరెట్టు అందించాడు. పిస్టల్ లాంటి లైటర్‌తో వెలిగించాడు.

"సింగపూర్‌లో కొన్నా," అన్నాడు కాస్త గర్వంగా

అరగంటవరకు అసందర్భమైన సంకో చాలతో సంభాషణ నడిచింది.

"బాంగ్లా విషయం నిండా బాగా చెప్పి నాడు" రామసుబ్బు.

"లిక్కర్ వైసెన్సు దండిగా ఇచ్చి పారేస్తున్నారు-నేనూ పెట్టా-" రంగా.

"ఆదర్శాలకి ఆచరణకి మధ్య అంతరం మనదేశంలో ఉన్నంత ఎక్కడ లేదు." ఎం. పి.

"మన ప్రస్తుత పార్టీయే దానికి సాక్ష్యం" నేను కాస్త తెలివి తక్కువగా- తిక్కగా సోమ్స్ కంగారు ఎం. పి. దరహాసం. 'పిల్లే పీనపయోధర మార్దన చంచన కర యుగశాలి.' ఆలోచనా పూర్వకంగా అన్నాడు.

"వాస్తవికంగా బ్రతకదు. ఆలోచిం చడం మనకి అలవాటు కావాలి. ఎంత పాత చింతకాయ పచ్చడి ప్రాచీనౌన్నత్యాన్ని గురించి చర్చిస్తూ చచ్చు బ్రతుకులు బ్రతికి ఏం లాభం? చెప్పేదానికి చేసేదానికి పొత్తు కలవాలి. మనమిత్రుడు ఆ నవల అద్భు తంగా రాశాడు. దురదృష్టవశాత్తూ రచ యితల్లోనే చాలామందికి అది అర్థం కాదు. మన రచయితల్లో నూటికి తొంభై మంది కొన్ని విలువల్ని సిద్ధాంతాల్ని గిటురాళ్లుగా పెట్టుకుని మానవలోకాన్ని పరిశీలిస్తారు. న్యాయధర్మాల విషయంలో. ఏ వ్యక్తికా వ్యక్తికి భిన్నభిన్న కోణాలు - ఉన్నాయని వాళ్ళెరుగరు" సోమ్స్ సుఖంగా లేదు. పిల్లే ఎం. పి. ఒడిలో తలవాల్చింది. రవంత తెరుచుకున్న నోరు ముఖంలో చేసిన పుండు లాగుంది. పెదవుల కొనని చిరుతడి తెల్లగా ఎండి చారిక కట్టింది.

సోమ్స్ తోచక విస్కీ మళ్ళీ పోశాడు.

"నిద్రపోయింది." -రంగా.


"ఓవర్ వర్క్"- రామసుబ్బు అసహ్యమైన చలోక్తి.

"కవిగారు ఈమెను ఎక్కడైనా లోపల నిద్రబుచ్చి వస్తారా?" ఎం. పి.

"ఊ" అంటానేమోనని సోమ్స్‌గారి అదుర్దా. నా వంక కొరకొర చూశారు.

"ఆ శక్తి మీకే వుంది. దేశంలో అపో జిషనంతా పడుకోబెట్టేశారు, మొన్న ఎలెక్షన్స్‌లో"-

ఎం. పి. నవ్వు. కత్తిలేని నవ్వులాగే ధ్వనించింది. "పిల్లే," అన్నాడు. అందులో ఆప్యాయత వుంది. నిజంగా సోషలిస్టే తన హోదా గుర్తులేనట్టు, 'పిల్లే'తో సహా అందరం సమానులమైనట్టు వ్యవహరిం చాడు. మెల్లగా నడిపించి లోపలికి తీసుకు పోయాడు.




అయిదో రౌండ్ తరవాత రమ్మీ మొద
లెట్టాం. రామసుబ్బు పేక కలుపుతుం డే
సోమ్స్ నన్ను పక్కకి పిలిచాడు.

"నువ్వంటే మహా గుర్రి వాడికి, ఇం డ
స్ట్రియల్ ఆల్కహాల్ దరఖాస్తు పెట్టా ం.
నువ్వు కాస్త గట్టిగా చెప్పావంటే ఓ కు
ఇప్పించేస్తాడు." అన్నాడు.

"ఏదో ఉందని ముందే అనుకున్నా లే
....దానిలో మీకేమన్నా లబ్ధి ఉందా ని
అడిగాడనుకో...." కాస్త తెలివి ర లి
అన్నాడు.

"నీకూ నాకూ మధ్య ఎవరిది? అ ప్ర
ప్రశ్న ఉంటుందా? నీ ఇంటద్దె ఎన్నిసా ర్లు
కట్టాడు? నీ టెలిఫోన్ బిల్స్ ఎన్నిసా ర్లు
కట్టాడు?"

"ఆ సంగతే చెపుతాను. నేనీ ఉపకా ం

చేస్తే నా టెలిఫోన్ బిల్సు...."

"ఒరే, వేళాకోళం కాదు. ఏడాదికి
అయిదారు లక్షలు మిగులుతుంది. ఎల్లుండి
మళ్ళీ పోతున్నాడు ఢిల్లీ. రేపే చెప్పాలి."

రామసుబ్బు ఆటకి పిలిచాడు. ముక్కలు
తీశాడు, రంగులు అతుక్కుపోయాయి.
వైతరణి విస్కీ వాసన వెయ్యడం మొదలు
పెట్టింది. నేను నెగ్గానన్నాడు. ముగ్గురూ
ఆల్ కౌంటులు - ముప్పై రూపాయలు.
సోమ్స్‌గాడు నా ముక్కలు చూసి నన్ను
నెగ్గించినట్టు చూచాయగా తెలుసు. ఆలోచన
లన్నీ అలుక్కుపోయిన సందర్భంలో—

"పెద్ద' ఎం. పి.ల పునఃప్రవేశం.

"రేపు చాలా ఎంగేజ్‌మెంట్లున్నాయి.
సెలవు."

"మావాడు మిమ్మల్ని రేపు మధ్యాహ్నం
లంచికి పిలవాలని-" సోమ్స్.

"ఆవిడనెందుకు బాధపెట్టడం?" నా
వంక తిరిగి "ఆవిడ ఒకరు ఉండివుంటారని
నమ్మకంతో అన్నాను." అని పూర్తిచేశాడు
ఎం. పి.

"రూఢిగా, నా అస్తిత్వం ఎంత నిజమో.
అంత...."

"మీరే రాకూడదూ మా గెస్ట్‌హౌస్‌కి?
ఈ రాజకీయ మిత్రులనుంచి నాకు విడుదల
దొరుకుతుంది?" అన్నాడు ఎం. పి.

"తప్పకుండా వస్తానండి. నా కారులో
పంపిస్తా"- సోమ్స్.

"మీ కందరికీ ఆ కారు ఇరుకౌతుం
దేమో, ఇరుకులోనూ ఒక సుఖం ఉంది
గాని- ఆయన వస్తానంటే కవిగారిని ఇంటి
దగ్గర దింపేసిపోతాను"- ఎం. పి.

కారులో వెనుకసీట్లో, కాస్త తేలిపోతూ,
విమానంలోలాగ, రోడ్డుమీద తెల్లగీతలు
రెండు మూడుగా చీలిపోతుంటే దీక్షగా
చూస్తున్నాడు.

ఎం. పి. అన్నాడు.

"ఇండస్ట్రియల్ ఆల్కహాలు పర్మిట్
కోసం దరఖాస్తు పెట్టారు." కాస్త లేచి
కూర్చున్నారు.

"మిమ్మల్ని చెప్పమన్నాడా?"

నేను ఔననలేదు.

"అసలు వాళ్ళందరికీ దండిగానే ముట్ట
జెప్పారు. అంచేత ఇస్తారు. మీరు కనీసం
పాతికవంతు వాటా అడగండి. వొదిలి
పెట్టొద్దు."

అడగడం నా చేతగాదు. అడిగినా ఏదో
చెప్పి ఎగ్గొడతారు. అప్పుడప్పుడు అప్పు
లిచ్చి తన రుణం తీర్చుకుంటాడు....
లాభం లేదు.


"నా కాశ్చర్యం వేసేదేమిటంటే- మీరు
ప్రతి మనిషినీ పుస్తకంలా చదవగలరు.
వాళ్ళకి పై చెయ్యిగా ఎందుకుండలేరు?"

"నేనూ మనిషినిగనక. నాలో రచయి
తది పైచెయ్యి. మనిషిని మాత్రం, కాస్త
చచ్చుతరహా."

ఎం. పి. ఆప్యాయంగా నా చెయ్యి
నొక్కాడు. "మర్నాడు కలుసుకుందా
మన్నారు."

కారు దిగి మెట్లెక్కుతుండే అలవాటు
కొద్దీ జేబు తడుముకున్నాను. అసలు
రెండు రూపాయినోట్లతోపాటు, ముప్పై
రూపాయలు సోమ్స్ ముట్టజెప్పిన లంచం.
కాస్త మనసుకి ధైర్యం ఇచ్చింది.

మంచం మీద నడుంవాల్చి, కలలతో
నిండిన కలత నిద్రలో మునిగిపోయాను.
వాటినిండా భావినిగురించినఆశాస్వప్నాలు-
'అభ్యాగతులు' మిలియన్ ప్రతులు
అమ్ముడుపోయింది. నేను చంద్రమండ
లంలో ఉన్నాను. పక్కకి ఒత్తిగిలితే
జేబులో ముప్పై గుండెకు తగిలి కల
కరిగిపోయింది.
ఆ తరవాత తెరపడిపోయింది. రంగ
భూమి కాళీ— చీకటి-



"ఎన్ని జోకులేసినా ఆయన
నవ్వడేం?"
"ఆయనకి 22కారట్ల బంగా
రప్పళ్ళు రెండున్నాయట"